

ఉష్ణోగ్రత సమాచారం
(గరిష్టం)
హిందూపురం : 38.0
పెనుకొండ : 40.0
మడకశిర : 38.0

క్లుప్తంగా

నేడు గోవిందపురంలో 'గడప గడపకూ'

మడకశిరరూరల్: మండల పరిధిలోని గోవిందాపురం సచివాలయం పరిధిలోని గోవిందాపురం గ్రామంలో బుధవారం ఉదయం 8 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత, ఎంపీటీసీ తాళికేరమ్మ తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

గోరంట్లలో ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: పట్టణంలోని స్థానిక జామియా మసీదు ప్రాంగణంలో మంగళవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరనారాయణ ముస్లింలతో కలసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

లేపాక్షి: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 83 మంది హైరిస్క్ గర్భిణులకు వైద్యాధికారులు వెంకటచిరంజీవి, రాజ్‌కుమార్‌లు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే హిందూపురం రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్, రామచంద్ర మిషన్ ప్రతినిధులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడంతో పాటు విటమిన్ సిరప్‌లను పంపిణీ చేసారు.

రేషన్ బియ్యం స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం

సోమందేపల్లి: మండల కేంద్రంలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం నుంచి అక్రమంగా ఓ టీడీపీ నాయుడు సోమందేపల్లిలో డంప్ చేయడానికి తీసుకు వస్తుండగా వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. అయితే పోలీసులు చేరుకొనేలోపు డ్రైవర్ పరారీ అయ్యాడు. ఆటోతో పాటు బియ్యం ప్యాకెట్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాదాపు 1500 కేజీల బియ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

పావగడ: స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ తాలూకాలోని వైఎన్ హొసకోట గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన తండ్రి ఎమ్మెల్యే వెంకటరమణప్పసైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన కుమారుడు, కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కురుబ సంఘం నాయకులు ఆనంద్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



మడకశిర: కల్లుమర్రిలో సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



పెనుకొండ: జగనన్నే మా భవిష్యత్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరనారాయణ



హిందూపురం: 23వ వార్డులో సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ ఇక్బాల్

- ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకరనారాయణ, ఎమ్మెల్సీ ఇక్బాల్

మడకశిరరూరల్: నిరుపేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నారని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. కల్లుమర్రి గ్రామంలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి వారి అనుమతితో ఇంటి తలుపునకు సీఎం ఫొటో స్టిక్కర్‌ను అతికించారు. ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను నమోదు చేసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ పాలన, ప్రసుత్త వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలకు తేడాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఇలా మంచి చేసే ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేశారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అందించారన్నారు. పేదలకు భరోసా కల్పించి అండగా నిలిచారని మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, నాయకులు శ్రీరామరెడ్డి, భరత్‌కుమార్, రామాంజప్ప, సురప్ప,చిన్న నరసప్ప, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని లేపాక్షి, చోళసముద్రం, నాగానపల్లి, గలిబిపల్లి, మైదుగోళం గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ గృహసారథులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు వెళ్లి స్టిక్కర్లు, బుక్‌లెట్లు, రసీదులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, నాయకులు మైదుగోళం రామాంజి, నాగరాజు, నాగభూషణ, మురళీరెడ్డి, సుధాకర్, జాబిర్, బోర్ల అంజినరెడ్డి, మోహన్, నరసప్ప, నిస్సార్, ఇర్ఫాన్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాయాల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం వివిధ గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో ప్రజలకు జరుగుతున్న మంచిని వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాయల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

రొళ్ల: మండల పరిధిలోని కొడగార్లగుట్ట, అలుపనపల్లి, రత్నగిరి ఎస్సీ, బీసీ కాలనీతో పాటు రత్నగిరి పాత ఊరు, బాజయ్యపాళ్యం, సోమఘట్ట తదితర గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని మంగళవారం కూడా కొనసాగించారు. నాలుగేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంజే యంజారప్ప, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, తిప్పేస్వామి, యర్రగుంటప్ప, పరమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని గ్రామ సచివాలయం పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం జోరుగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి వారి అనుమతిలో ఇంటికి స్టిక్కరు అతికించి ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను సేకరించారు.

గుడిబండ: మండల వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మూడు,నాలుగు రోజులు పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పింఛన్ కోసం కాసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒకటో తేదీన పింఛన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారని వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు.

చిలమత్తూరు: మండలంలోని దేమకేతేపల్లి. శెట్టిపల్లి పంచాయతీల్లో మంగళవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేమకేతేపల్లిలో సర్పంచ్ ఈడిగ తిరుమలేష్, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండలంలోని నడింపల్లి, కేతగానిచెరువు, జూలకుంట, ఈదుళబలాపురం, సోమందేపల్లి గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం మంగళవారం జరిగింది. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పథకాల లబ్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, వైస్ ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి, సర్పంచులు రామాంజినేయులు, సోము, సింగిల్ విండో ఛైర్మన్ ఆదినారాయణరెడ్డి, మాజీ ఎస్సీసెల్ మండల కన్వీనర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రగుంట, కొడిగెనహళ్లి, పెద్దిరెడ్డిపల్లి, హొన్నంపల్లి, ఊటుకూరు, శాసనకోట తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమాల్లో సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

మడకశిర (అగళి): అగళి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ శివన్న తదితరులు ఆలూడిలో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు.

మడకశిర మున్సిపాలిటీలో....

మడకశిర మున్సిపాలిటీ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు, దుద్దేబండ, మునిమడుగు, మరువపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎంపీటీసీ నిర్మల, నాయకులు నారాయణస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం జీఐసీ కాలనీ ఏరియాలో ఎమ్మెల్యే పార్టీ శ్రేణులతో కలసి మంగళవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలన ద్వారా ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని, మళ్ళీ వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపించాలన్నారు. టీడీపీ నాయకులు అబద్ధపు హామీలతో ప్రజలకు ముందుకు వస్తున్నారని, వారి మాటలు విశ్వసించరాదన్నారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ బోయనరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, సచివాలయ కన్వీనర్ రాము, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



హిందూపురం: వివరాలు అడిగి తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి



లేపాక్షి మండలం మైదుగోళంలో...



రొళ్ల మండలం మల్లినమడుగులో...

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

హిందూపురం: పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు, గృహసారథులు, వార్డు కన్వీనర్లతో కలసి ఎమ్మెల్సీ ఇక్బాల్ 23, 33, 34, 35 వార్డుల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గత టీడీపీ పాలనలలో దోచుకున్నారే తప్ప కనీస వసతులను కూడా ప్రజలకు కల్పించలేకపోయారని విమర్శించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు సైతం రుణమాఫీ చేస్తానని, బ్యాంకులో తకట్టు పెట్టిన బంగారంతా విడిపిస్తానని చంద్రబాబు మోసం చేశారని చెప్పారు. జన్మభూమి కమిటీల పేరిట ప్రజలను కాల్చుకుతిన్నారని, పింఛన్ మొదలు ప్రతి పనికీ లంచం ఇవ్వందే ఏ పనీ జరిగేదికాదన్నారు. నేడు జగనన్న పాలనలో ఆఫీసులు చుట్టూ తిరగకుండా ఎలాంటి సిఫార్సులేకుండా సంక్షేమ లబ్ధి నేరుగా ఇంటి ముంగిటకే అందిస్తుండటాన్ని అందరూ గమనించాలని కోరారు. అనంతరం ఐదు ప్రశ్నలను అడిగి సమాధానాలు నమోదు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జయరాముడు, ఆయుబ్, నాగమణి, నాసిరా, సోమశేఖర్‌రెడ్డి, షఫీ, ఇలియాజ్, చందు, రహమత్, శివశంకర్‌రెడ్డి, నౌషాద్, అబ్దుల్లా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

తూమకుంటలో...

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఉంటేనే సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరతాయని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా హిందూపురం మండలంలోని తూమకుంట గ్రామంలో గృహ సారథులు, కన్వీనర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం కొనసాగించారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణి, సర్పంచ్ నంజప్ప, సింగల్ విండో డైరెక్టర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆప్'ను జాతీయ పార్టీగా గుర్తించడం హర్షణీయం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆప్ అభ్యర్థి రామాంజినప్ప

పావగడ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని ఎన్నికల సంఘం జాతీయ పార్టీగా గుర్తించడం హర్షణీయమని స్థానిక ఆప్ అభ్యర్థి ఎస్ రామాంజినప్ప, జిల్లా సంయుక్త కార్యదర్శి గోపాల్ హర్షం తెలిపారు. తాలూకాలోని వళ్లూరు గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి రామాంజినప్ప మాట్లాడుతూ తాలూకా వ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుతున్నారన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే ఆప్ ధ్యేయమన్నారు.

సచివాలయం తనిఖీ

అమరాపురం: మండల పరిధిలోని హల్కూరు గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని, కేజీబీవీ పాఠశాలను మంగళవారం ఎంపీడీఓ మునిస్వామి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పథకం అమలు చేయాలని ప్రిన్సిపాల్ మహాలక్ష్మికి సూచించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలని ఉద్యోగులను ఆదేశించారు.



హల్కూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

పొంచి ఉన్న ప్రమాదం



కట్టెలపైనే విద్యుత్ తీగలను లాగిన దృశ్యం

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టురూలో ప్రధాన రహదారికి సమీపంలో విద్యుత్ కార్యాలయం వెనుక విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయలేదు. కట్టెలనే విద్యుత్ స్తంభాలుగా మార్చి త్రీఫేస్ వైర్లను లాగారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలీని పరిస్థితి నెలకొందని స్థానికులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తమ్మడేపల్లిలో పంటకోత ప్రయోగం



పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం: ఈ ఏడాది రబీలో బోరు బావుల కింద రైతులు సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడిపై పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్నామని ఏఎస్ఓ రమణ నాయక్ తెలిపారు. మంగళవారం తమ్మడేపల్లి గ్రామంలో రైతు హనుమంతరాయప్ప వేరుశనగ పంటలో నిర్వహించిన పంట కోతలో 3 కేజీల 40 గ్రాములు దిగుబడి వచ్చిందని ఏఎస్ఓ తెలిపారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- సబ్ కలెక్టర్ కార్తీక్



గౌరిపురంలో బావిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కార్తీక్

మడకశిరరూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ మంజూరు చేస్తామని సబ్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. అర్హత ఉన్నవారు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆమిదాలగొంది పంచాయతీలోని గౌరిపురం ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న బావిని పూడ్చాలని స్థానికులు అర్జీ ఇవ్వడంతో మంగళవారం సాయంత్రం ఆయన పాఠశాల వద్ద ఉన్న బావిని పరిశీలించారు. పలువురు బావిని పూడ్చాలని, మరికొందరు పూడ్చద్దని విన్నవించారు. గ్రామ ప్రజలతో చర్చించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీడీఓ సానిబాయికి సబ్ కలెక్టర్ సూచించారు. గత నెలలో సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయలేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండీయూ ఆపరేటర్లు సక్రమంగా బియ్యం పంపిణీ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ బాలాంజనేయులు, ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు

రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయాన్ని మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్తీక్ దర్శించారు. ఇందులో భాగంగానే అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకం, అంకురార్పణ, తులసీపూజ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ రత్నగిరి చరిత్ర, ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాజవంశీకుడు రంగప్పరాజు, సర్పంచ్ చిన్నరంగప్ప, తహసీల్దార్ హసీనాసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న సర్పంచ్

లేపాక్షి: మండలంలోని గలిబిపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ఆదినారాయణతో కలసి వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం భూమిపూజ చేశారు. కొంత కాలంగా కేపీ రోడ్డు నుంచి గలిబిపల్లి వెళ్లడానికి రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని ఎమ్మెల్సీ మహ్మద్‌ఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీ సూచనలతో అధికారులు రోడ్డు పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోర్ల అంజినరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు ప్రసాదరెడ్డి, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే



మడకశిర: పూలే విగ్రహం దగ్గర నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



హిందూపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

మడకశిర: దేశం గర్వించదగ్గ గొప్ప మహానుభావుడు జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ఆయన మంగళవారం పట్టణంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు పూలే ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ నరసింహమూర్తి, సచివాలయం కన్వీనర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కకర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కొనియాడారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్థానిక సూగురులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ పూలే భావజాలం భావితరాలకు స్ఫూర్తిదాయకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు లోకేష్, కౌన్సిలర్లు మల్లికార్జున, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక ఆబాద్‌పేటలోని బీఎస్పీ కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాములు , నాయకులు హరికుమార్, నాజిమ్ బాషా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక సూగూరు సర్కిల్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పార్థసారథి, వరప్రసాద్, టీకే బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు భూతన్న, నాయకులు మహలింగప్ప, మూడ్లగిరియప్ప పూలే విగ్రహం వద్ద నివాళులర్పించారు. మరోవైపు దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కూడా పూలే జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు హనుమంతు, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్ , మండల ప్రధాన కార్యదర్శి తొగటు రవిశంకర్, నాయకులు పవన్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మురళీధర్‌మూర్తి పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

పరిగి: జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఈఓ లక్ష్మీదేవి, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, శేషు, నాగరాజు పాల్గొన్నారు.



పరిగి: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ లక్ష్మీదేవి, ఎమ్మార్సీ సిబ్బంది

సమస్యలు పరిష్కరించండి

పెనుకొండ: పట్టణంలోన నగర పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ నాయకులు రమేష్, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌ను కోరారు. మంగళవారం ఈ మేరకు వినతిపత్రం అందించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, 60 ఏళ్ల దాటిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించారని వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.

తప్పిన ప్రమాదం



బోల్తా పడిన కారు

అమరాపురం: మండల పరిధిలోని వలస గేట్ సమీపంలో మంగళవారం సాయంత్రం కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న నరసింహులు, మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. అమరాపురం నుంచి అనంతపురానికి వెళుతున్న ఇరువురు స్టీల్ డీలర్ వద్దకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. రోడ్డు నిర్మాణం జరుగుతుండటంతో రోడ్డుపై కంకర ఉండటం కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.